RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 145 పేజీలు - 08 బుధవారం 22 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# ప్రధాని మోదీ ఓ ఉగ్రవాది..

### కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు



**తొలి అక్షరం/చెన్నై,21:** ప్రధాని మోదీ ఓ ఉగ్రవాది అని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయితే ఆయన ప్రత్యర్థులను బెదిరించి, భయపెడతారని.. ఆ అర్థంలోనే ఆ పదం వాడానని తన వాఖ్యలపై వివరణ ఇచ్చారు. సోమవారం చెన్నైలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.బీజేపీతో ఏఐఏడీఎంకే పొత్తు పెట్టుకోవడం గురించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'వాళ్లు ఎలా మోదీతో కలుస్తారు? ఆయనొక ఉగ్రవాది. ఆయనకు సమానత్వంపై

మిగతా2లో...

# రూల్ ఆఫ్ లాకు లోబడి సేవలు

### - సివిల్ సర్వెంట్స్‌కు సిఎస్ సూచనలు



**తొలి అక్షరం/అమరావతి,ఏప్రిల్ 21:** సివిల్ సర్వెంట్స్ రూల్ ఆఫ్ లాకు లోబడి సేవలు అందించేందుకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో 18వ సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సీఎస్ మాట్లాడుతూ..సివిల్ సర్వెంట్‌లు ఎల్లప్పుడూ ఆదర్శవంతంగా ఉండాలని అన్నారు. నిరంతరం విజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతను అలవర్చుకోవాలని సూచించారు. భారతదేశ పరిపాలన వ్యవస్థకు సివిల్ సర్వెంట్లు వెన్నెముక వంటివారని

మిగతా2లో...

## తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

### రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 21 :** తెలంగాణకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన మేరకు చేయూతను ఇస్తోందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.12 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. అలాగే గత రెండేళ్లలో రూ. లక్ష యాభై వేల కోట్లు రాష్ట్రానికి ఇచ్చిందని ఆయన వివరించారు. దీనిపై

మిగతా2లో...

# ఔను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా...

### కెసిఆర్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసు
### హుందాగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిది
### కావాలనే కెసిఆర్ సభరోజు సభ పెట్టారు
### కురచ బుద్ది చాటుకున్న రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 21 :** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే దిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరపున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి దిల్లీలో

మిగతా2లో...



## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

### నార్వే బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 21 :** తెలంగాణలో పెట్టుబడుల కోసం నార్వే కంపెనీలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే ప్రతినిధులు ఈరోజు మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యారు. మే ఎలిన్ స్టెనర్

మిగతా2లో...

## తెలంగాణకు 8 కొత్త రైళ్లు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 21 :** రైల్వే మంత్రిత్వ శాఖ తెలంగాణకు ఎనిమిది కొత్త రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్‌లోని కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి స్టేషన్ల నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా ఈ కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. హైదరాబాద్ నుంచి ఈ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లు భువనేశ్వర్, తిరుచానూరు, తిరుపతి, శ్రీ గంగానగర్, జైపూర్ వంటి ముఖ్యమైన నగరాలకు కనెక్టివిటీని పెంచుతాయని, దీంతో ప్రయాణం



మరింత సులభతరం అవుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కాగా, ఈ రైళు మే నుంచి జూలై మధ్య దశల వారీగా ప్రారంభం అవుతాయి. రైళ్లన్నీ వారానికి ఒకసారి నడుస్తాయి. కాగా, తెలంగాణకు ఎనిమిది రైళ్లను కేటాయించినందుకు ప్రధాని మోదీకి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రైవేట్ పరం చేసే యత్నాలను అడ్డుకుంటాం
- ప్రజలు సమస్యల్లో ఉంటే సభలతో కాలయాపనా..?
- 25న రాజకీయ శక్తిగా ముందుకు రాబోతున్నాం
- జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 21 :** ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికులంటే లెక్కలేనితనంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు. ఆర్‌టిసిలో కార్మికులు లేకుండా చేసి సంస్థను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమ్మెకు

మిగతా2లో...

## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

### కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 21 :** భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పుకొచ్చారు. ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భూభారతి పోర్టల్ రైతులకు భద్రత, కుటుంబాలకు నమ్మకమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి

మిగతా2లో...



## 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

### తెలంగాణ భవన్‌లోనే సమావేశాలు
### తాజా రాజకీయ పరిణాలపై చర్చించే ఛాన్స్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 21 :** భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం, రజతోత్సవాల ముగింపు కార్యక్రమాలకు సిద్ధం అవుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు

మిగతా2లో...

## సమ్మె ఆలోచన విరమించండి

చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే

ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

విభజనపై ఎంపి తేజస్వీ వ్యాఖ్యలపై చంద్రబాబుకు లేఖ



2లో

# జైను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా...

(మొదటి పేజీ తరువాయి)

రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారని హరీశ్‌రావు అన్నారు. నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికే కాంగ్రెస్ సభ పెట్టడంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుందని సెటైర్లు వేశారు. కేసీఆర్ స్థాయి ఏంటో, రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. కానీ రేవంత్ పదేపదే కఎసిఆర్ పేరు ఎత్తడం, ఆయనకున్న భయాన్ని గుర్తు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ ఇప్పటికైనా హుందాగా మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో కనీసం డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు. మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని సూచించారు.

కేసీఆర్ సభకు పోటీగా సీఎం రేవంత్ రెడ్డి నిన్న సభ పెట్టి తన కురచ బుద్ధి బయట పెట్టుకున్నాడని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభను ముందుగానే నిర్ణయించామని.. కానీ సంకుచిత మనస్తత్వంతో రేవంత్ రెడ్డి పోటీగా సభ పెట్టారని అన్నారు. కేసీఆర్ మాట్లాడే సమయానికి మైక్ పట్టుకున్నాడని విమర్శించారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. సోషల్‌మీడియాలో కేసీఆర్ ప్రసంగాన్ని 36లక్షల మంది లైవ్ చూశారని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కనీసం 4 లక్షల మంది కూడా చూడలేదని అన్నారు. కాంగ్రెస్ అఫిషియల్ సైట్‌లో కేవలం 54 మంది చూశారని పేర్కొన్నారు. రేవంత్ స్థాయి ప్రజలకు అర్థమైందని అన్నారు. ఇప్పటికైనా నీ స్థాయి తెలుసుకో అని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. కేసీఆర్ ప్రసంగం అంతా హుందాగా ఉందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ రేవంత్ రెడ్డి పేరు కూడా తీయలేదని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి ఎంతో ఫ్రస్టేషన్‌తో మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రసంగం స్ట్రీట్ మెన్ కంటే ఘోరంగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి స్పీచ్‌ను ప్రజలు చూడలేదంటేనే స్టేట్ మూడ్ తెలిసిపోయిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సూచనలు పాటించి.. రెండున్నరేళ్లలోనైనా సరిగ్గా పనిచేస్తే కనీసం డిపాజిట్లు అయినా దక్కుతాయని అన్నారు. కేసీఆర్ వ్యాఖ్యలను బాధ్యతగా తీసుకుంటే బాగుంటుందని అన్నారు.

# మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

## ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియ ఏదీ

## ఆర్టీసీ జేఏసీ చైర్మన్ వెంకన్న వెల్లడి




తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 21 : తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్ధతు ప్రకటించాయని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ వెంకన్న తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజులవు తున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపక పోవడం విచారకరమన్నారు. 22 నుంచి తలపెట్టిన సమ్మెపై ఆర్టీసీ జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడా రు. సమ్మె కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమ్మెపై జోక్యం చేసుకోవాలి. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన పక్రియ ఇప్పటికీ మొదలుపెట్టలేదు. కాలయాపన కోసమే విలీన కమిటీ వేశారు. నష్టాల్లో ఉన్న మెట్రోను ప్రభుత్వపరం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీని మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోతే.. మూసీ అభివృద్ధి ఎలా చేస్తున్నారు.. ఎలక్ట్రికల్ బస్సులతో ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఆర్టీసీని హైదరాబాద్‌లో లేకుండా చేయాలని ప్రయత్నిస్తు న్నారు. ఆర్టీసీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొనాలి. ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతోందని జేఏసీ చైర్మన్ వెంకన్న హెచ్చరించారు. సమ్మె ప్రారంభం అవుతున్నా.. ఇప్పటి వరకు ఆర్టీసీ అధికా రులు, ప్రభుత్వం మమ్మల్ని చర్చలకు పిలవలేదని.. సమ్మె నివారణ కోసం కనీస చర్యలు తీసుకోవటం లేదన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయాలని అడుగుతున్న పట్టించుకోలేదని.. అధికారంలోని కాంగ్రెస్ పార్టీ.. తన మేనిఫెస్టో లో ఈ అంశాన్ని పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తప్పని పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామన్నారు. ఇవి బస్సులు తీసుకొస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్ డిపోల్లో ఉన్న ఉద్యోగులను జిల్లాలకు పంపే ప్రయత్నం చేస్తుందని.. ఆర్టీసీని నిర్వీ ర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలో భాగంగానే ఇస్తున్నారని విమర్శించారు జేఏసీ చైర్మన్ వెంకన్న. సమ్మె చేయ కుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఎవరు భయపడొద్దని.. కార్మికులు అంద రూ సమ్మె చేయడానికీ సిద్ధంగా ఉన్నారంటూ స్పష్టం చేశారాయన. కాలయాపన కోసమే కమిటీ అంటున్నా రని.. మెట్రో రైల్ వ్యవస్థను వెంటనే విలీనం చేసిన ప్రభుత్వం.. ఆర్టీసీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు.. చర్చలకు వెళ్లటానికి జేఏసీ సిద్ధంగా ఉందని వెల్లడించారు.

# 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో రజతోత్సవ సంబరాల ముగింపు సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, సంస్థాగతంగా పార్టీని బలపరిచే అంశాలపై గులాబీ బాస్ మార్గనిర్దేశర చేయనున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొత్త సమీకరణాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన వ్యూహాన్ని పునర్నిర్మించుకునే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సమావేశం భవిష్యత్తు ఎన్నికల వ్యూహాలు, ప్రజల్లో తిరిగి బలం పెంపొందించుకోవడం, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడంపై దృష్టి సారించనుంది. బీఆర్ఎస్ ప్రస్తుతం తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి ప్రయత్నిస్తోంది. గ్రామస్థాయి నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం పెంచడం, యువతను ఆకర్షించడం, పాత సభ్యత్వాలను తిరిగి క్రియాశీలం చేయడం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రానునట్లు సమాచారం. ఈ నెల 27వ తేదీన తెలంగాణ భవన్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ ముగింపు సమావేశం పార్టీ భవిష్యత్తు దిశను నిర్ణయించే కీలక ఘట్టమని కేడర్ భావిస్తోంది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం ద్వారా గులాబీ పార్టీ తన రాజకీయ వ్యూహాలను పునరుద్ధరించుకునే అవకాశం ఉంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణంపై గులాబీ కేడర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడం, కొత్త కమిటీల ఏర్పాటు, నాయకత్వ బాధ్యతల పునర్వ్యవస్థీకరణపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త వ్యూహాలు రూపొందించనున్నట్లు సమాచారం.

ఈ సమావేశానికి బీఆర్ఎస్ కీలక నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్లు పాల్గొననున్నారు. ఈ సమావేశం ద్వారా పార్టీ అంతర్గత సమన్వయాన్ని బలోపేతం చేయడమే కాకుండా, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కేసీఆర్ సమగ్ర సమీక్ష చేయనున్నారు.

# సమ్మె ఆలోచన విరమించండి



తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 21 : టీజీఎస్‌ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి వద్దని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొనడం పట్ల పొన్నం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం అని లేఖలో పొన్నం పేర్కొన్నారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# ప్రధాని మోదీ ఓ ఉగ్రవాది..

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం లేదు. ఆయన పార్టీ సమానత్వాన్ని, న్యాయాన్ని నమ్మదు. వీళ్లు వెళ్లి వాళ్లతో కలుస్తున్నారు. దానర్థం ప్రజాస్వామ్యాన్ని వాళ్లు బలహీనపరుస్తున్నారనే' అని ఖర్గే ధ్వజమెత్తారు.

# రూల్ ఆఫ్ లాకు లోబడి సేవలు

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు.. వీరి అంకితభావాన్ని, నిరంతర కృషిని గౌరవిస్తూ ప్రతి ఏడాది ఏప్రిల్ 21న జాతీయ పౌర సేవల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే అధికారులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని సీఎస్ పేర్కొన్నారు.

# తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

తాను చర్చకు సిద్ధమని ప్రకటించారు. అందుకు మీరు సిద్ధమా అంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సవాల్ విసిరారు. ఈ అంశంపై మీరు ఇద్దరు ఎక్కడికి వచ్చినా తాను చర్చకు సిద్ధమన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించి చెబితే తాను సైతం చర్చకు సిద్ధమని కుండబద్దలు కొడతానన్నారు. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తమ వద్ద రాయబారాలు నడపడం లేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి.. ఆ పార్టీ నేతల వద్ద మోకరిల్లుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం సీబీఐకి ఇవ్వమంటే.. నాణ్యత లేని బ్యారేజీలను మాత్రమే సీబీఐకి అప్పగించారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. దీనిని కాళేశ్వరం మొత్తం మీద సీబీఐ విచారణ అంటే ఎలా? అంటూ ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు కాదు.. గత పదేళ్లలో టీఆర్ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ అక్రమ మీటర్లు వేసి రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకే సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు సమావేశాలు పెట్టినట్లుగా ఉందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు పేర్కొన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌పై నేడు తీర్పు

తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 21 : కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై ఏర్పాటు చేసిన కమిషన్‌కు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక తీర్పు ఇవ్వనుంది. ఈ కమిషన్‌ను సవాల్ చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ ఘోష్ నేతృత్వంలోని కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ వారు కోర్టును ఆశ్రయించారు. ఇదిలా ఉండగా, కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో నేడు వెలువడే తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసులో కోర్టు తీసుకునే నిర్ణయం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన తదుపరి పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

నేతృత్వంలో హై లెవల్ డెలిగేషన్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రితో వారు చర్చించారు. 'తెలంగాణ-నార్వే' ద్వైపాక్షిక సహకారంపై కీలక చర్చలు జరిగాయి. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో అనుకూల విధానాలు ఉన్నాయని తెలిపారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఏఐ, ÷-లకైమేట్ టెక్, హెల్త్ టెక్ రంగాల్లో కలసి పని చేసేందుకు రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. 'తెలంగాణ-నార్వే వర్కింగ్ గ్రూప్' ఏర్పాటు ప్రతిపాదనపై కూడా చర్చించారు. పెట్టుబడులకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి నార్వే సిద్ధమని రాయబారి వెల్లడించారు.ద

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

దిగిన ఆర్టిజన్లను బెదిరించి విధుల్లో చేరేలా ఒత్తిడి చేశారని అన్నారు. ప్రజలందరూ సమస్యల్లో ఉంటే అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయని మండిపడ్డారు. కార్మికులంటే ఈ ప్రభుత్వానికి లెక్కలేదని అన్నారు. ఆర్‌టిసిని ప్రైవేటుపరం చేసే కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరించారు. వెంటనే ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని కవిత డిమాండ్ చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం, ప్రతిపక్షం సభలు పెట్టాయంటూ మండిపడ్డారు. ప్రతిపక్షం ఉట్టికథలు చెబితే.. ప్రభుత్వం పిట్టకథలు చెప్పిందంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సభలో బీజేపీపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడలేదని జాగృతి అధ్యక్షురాలు నిలదీశారు. వెయ్యి ఏళ్ళైనా బీఆర్ఎస్ మారదని కవిత వ్యాఖ్యానించారు. గుంటనక్క నిన్న ఢిల్లీ వెళ్లి ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిసిందన్నారు. ప్రాజెక్టుల్లో అవినీతి నుంచి బయటపడేందుకు ఆర్ఎస్ఎస్‌తో చర్చలు జరిపారంటూ కవిత ఆరోపించారు. ఈనెల 25న తెలంగాణ రాజకీయాల్లోకి నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని, ప్రజలందరికీ ఈ వేదిక నుంచి ఆహ్వానం పలుకుతు న్నామని చెప్పారు. పార్టీ ఆవిర్భావ సభకు సిరిసిల్ల నుంచి పార్టీ కార్యకర్తలు మంగళవారం పాదయాత్రగా బయలుదేరారని తెలిపారు. తమ పార్టీ ఆవిర్భావ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చే క్యాడర్ వాహనాలకు ఎలాంటి ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దని పోలీసులు, అధికార యంత్రాంగాన్ని కోరారు.

# భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వంలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఐదు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలవుతోందని చెప్పుకొచ్చారు. ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలు ఒకే ఎ÷-లాట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చామని తెలిపారు. దేశానికి ఆదర్శంగా భూభారతి పోర్టల్ ఉంటుందని వ్యాఖ్యానించారు. కూసుమంచిలో చారిత్రాత్మకంగా తొలి నమోదు చేశామని వివరించారు. రైతు భూమి హక్కులకు ఓ స్పష్టత ఇచ్చామని.. సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పుకొచ్చారు. సర్వే మ్యాప్‌తో యాజమాన్యంపై ఎలాంటి సందేహం లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆధునాతన టెక్నాలజీతో ఖచ్చితమైన భూసర్వేలు చేపడతామని.. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డిపై అవాస్తవాల ప్రకటన

## 95శాతం ప్రాజెక్టు పూర్తయినట్లు రుజువు చేస్తే రాజీనామా: మంత్రి

తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 21 : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు సంబంధించి బీఆర్ఎస్ నేతలకు మంత్రి వాకిటి శ్రీహరి సవాల్ విసిరారు. మంగళవారం మంత్రి మాట్లాడుతూ... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 95 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని అన్నారు. నిరూపిస్తే ఇక్కడి నుంచి వెళ్లి ఇప్పుడే రాజీనామాకు సిద్ధమని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాదు రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఇంకా భ్రమల్లో ఉన్నారని.. ఆయన మాటలకు విశ్వసనీయత లేదని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉందని మంత్రి తెలిపారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# యాదాద్రి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యేలు






**తొలి అక్షరం/మేడిపల్లి/ ఏప్రిల్ 21:** మేడ్చల్ జిల్లా మేడిపల్లిలో ఏర్పాటుచేసిన యాదాద్రి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేలు మందుల సామేలు వేముల వీరేశం ప్రారంభించారు. హైదరాబాద్ మహానగరం విస్తరిస్తున్న నేపథ్యంలో ఇటు నగరానికి అటు శివారు జిల్లాలకు అందుబాటులో ఉండే విధంగా మేడిపల్లిలో అనువైన ప్రదేశంలో ఇటువంటి ఆసుపత్రిని ప్రారంభించడం శుభ పరిణామమని ఎమ్మెల్యేలు అన్నారు. వ్యాపార దృక్పథంతో కాకుండా మానవతా దృక్పథంతో పనిచేయాలని అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చే పేద మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. వైద్యరంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న తాను అన్ని రకాల సదుపాయాలతో, అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందే విధంగా యాదాద్రి ఆసుపత్రిని ఏర్పాటు చేశానని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ భవ్యతేజరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా జనరల్ ఫిజీషియన్ తో పాటు న్యూరాలజీ సమస్యలతో బాధపడే వారికి అధునాతన చికిత్స అందే విధంగా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు.

# విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు




**తొలి అక్షరం/మేడిపల్లి/ఏప్రిల్ 21:** మేడిపల్లి లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీ ,వ్యాసరచన పోటీ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ,ద్వితీయ బహుమతులను ప్రధానాచార్యులు యం. శంకర్ బాబు అందించారు .పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బహుమతి పొందిన విద్యార్థులను ప్రధానాచార్యులు అభినందించారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 21:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో ఐకెపి ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం , కలిసి ప్రారంభోత్సవాలలో పాల్గొన్నసర్పంచ్ గర్ధాస్ విక్రమ్అనంతరం మాట్లాడుతూ గ్రామంలోప్రభుత్వం వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని తెలిపినారుఈ కార్యక్రమంలో ఏపిఎం జానీ సీసీ వెంకన్న అగ్రికల్చర్ అధికారులు వివిధ శాఖల అధికారులు. ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ లు,రైతులు,ఐకేపీ నిర్వాహకులు,మహిళా సంఘాల అధ్యక్షురాలు, వివద పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 21:** రామన్నపేట మండలం జనం పెల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క నరేందర్ కూతురు పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం పట్టణ కేంద్రంలోని జెపి గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పైల్ల వెంకటరెడ్డి యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ వార్డు మెంబర్ నల్ల సైదులు నాయకులు అనంతోజ్ రాజు నడిగోటి నగేష్ బీరం రాజిరెడ్డి బాసాని రాజు చొప్పరి లింగయ్య ఎంపల్ల సత్తయ్య ఎర్రబోయిన సత్తయ్య నారపాక రమేష్ శంకర్ పాల్గొనడం జరిగింది



# నర్సింగిలో బిజ్-నెట్‌వర్క్ గ్రాండ్ లాంచ్‌కు సన్నాహాలు పూర్తి

**ఏప్రిల్ 24న ఘన ప్రారంభం వ్యాపారవేత్తలకు నెట్‌వర్కింగ్‌కు అరుదైన వేదిక**

**సభ్యత్వంతో అపరిమిత అవకాశాలు సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ రఘు వెల్లడి**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 21:** నర్సింగి: వ్యాపార వృద్ధి, పరస్పర సహకారం, కొత్త అవకాశాల సృష్టి లక్ష్యంగా బిజ్-నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నర్సింగి చాప్టర్ గ్రాండ్ లాంచ్ కార్యక్రమం ఈ నెల 24వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ రఘు తెలిపారు. ఈ కార్యక్రమం నర్సింగిలోని శుభమ్ ప్యాలెస్ హోటల్‌లో జరగనుంది. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో వ్యాపార అభివృద్ధికి నెట్‌వర్కింగ్ అనేది అత్యంత కీలకం. ఒక్కొక్కరు వేరువేరుగా కష్టపడటం కంటే, ఒకే వేదికపై కలసి పనిచేస్తే అవకాశాలు విస్తరిస్తాయి. బిజ్-నెట్‌వర్క్ ద్వారా వ్యాపారవేత్తలు, స్టార్టప్‌లు, యువ పారిశ్రామికవేత్తలు తమ ఆలోచనలను పంచుకుంటూ, పరస్పరం అభివృద్ధి చెందే అవకాశం పొందుతారు. ఈ చాప్టర్ ప్రారంభంతో నర్సింగి ప్రాంతంలో కొత్త వ్యాపార అవకాశాలకు మార్గం సుగమం అవుతుంది" అని అన్నారు. సందర్శకుల ఫీజును రూ.399గా నిర్ణయించినట్లు తెలిపారు. సభ్యత్వం పొందిన వారికి పిచ్ క్లబ్‌లు, ట్రైనింగ్ సెషన్లు, అధికారిక కమ్యూనిటీ ఈవెంట్స్‌కు అపరిమిత ప్రాప్యత లభిస్తుందని, ఈ ప్రయోజనాలు సభ్యత్వ కాలపరిమితిలో మాత్రమే వర్తిస్తాయని, బదిలీ చేయలేనివని స్పష్టం చేశారు. అవసరమైతే షెడ్యూల్‌లు, ఫార్మాట్‌లు, యాక్సెస్ నిబంధనల్లో మార్పులు చేసుకునే హక్కు సంస్థకు ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం వ్యాపార వృద్ధికి ఒక ప్రత్యేక వేదికగా నిలుస్తుందని, ఆసక్తి గల వారు తమ వర్గాలను ముందుగానే బుక్ చేసుకోవాలని డాక్టర్ రఘు పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 8885933367, 9346573367 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# పుల్లూరి దూడయ్య గౌడ్ కన్నుమూత: నివాళు లర్పించిన సమ్మిగౌడ్, వెంకట్రాం నర్సయ్య గౌడ్

**గౌడ సంఘం మూలస్తంభాన్ని కోల్పోవడం తీరని లోటు: సమ్మయ్య గౌడ్ ఆవేదన**

**క్రమశిక్షణ కలిగిన విశ్రాంత ఉద్యోగిగా, సామాజిక నేతగా దూడయ్య గౌడ్ సేవలు చిరస్మరణీయం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 21:** కేసంద్రం మున్సిపాలిటీ పరిధిలోని విశ్రాంత ఉద్యోగి, గౌడ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు లిపుల్లూరి దూడయ్య గౌడ్‌లి కన్నుమూయడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. సామాజిక దృక్పథం కలిగిన నాయకుడిగా, సంఘం బలోపేతానికి ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ పలువురు ప్రముఖులు అశ్రు నివాళులర్పించారు. దూడయ్య గౌడ్ కు భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. గోపా డివిజన్ అధ్యక్షులు లిసమ్మయ్య గౌడ్, లిలిచీకటి వెంకట్రాం నర్సయ్య గౌడ్‌లి పూలమాలలు వేసి దూడయ్య గౌడ్ భౌతికకాయానికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పారు. టీచర్ వెంకట్రాం నర్సయ్య,సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. "పుల్లూరి దూడయ్య గౌడ్ కేవలం ఒక ఉద్యోగి మాత్రమే కాదు అని , గౌడ కుల బాంధవులందరికీ ఒక మార్గదర్శి. సంఘం ఆవిర్భావం నుండి నేటి వరకు ఆయన చూపిన చొరవ, చేసిన త్యాగాలు మరువలేనివి. పదవీ విరమణ చేసినా విశ్రమి ంచకుండా సమాజ శ్రేయస్సు కోసమే పరితపించిన గొప్ప వ్యక్తి ఆయన. దూడయ్య గౌడ్ మరణం మనం దరికీ, ముఖ్యంగా గౌడ సంక్షేమ సంఘానికి తీరని లోటు" అని ఆవేదన వ్యక్తం జేశారు అన్నారు మోడెం రవీందర్ గౌడ్, నాగేశ్వరా చారి, సవీన్, చింతనూరి సతీష్, గొర్రె వెంకన్న, సాయిరాం అశోక్ గౌడ్, పబ్బతి సారంగపాణి, కట్టయ్య, పలుస రాకేష్ తదితరులు పాల్గొని దూడయ్య గౌడ్ సేవలను కొనియాడారు.

# 78 ఏళ్లలో లేని గుర్తింపు.. కార్మికుల పక్షపాతి కేసీఆరే: సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లయ్య

**గ్రామపంచాయతీ కార్మికుల కష్టాన్ని గుర్తించి రూ. 9,500 జీతం ఇచ్చింది వాస్తవం**

**ఏ పార్టీని ఉద్దేశించి అనడం లేదు.. నిజం మాట్లాడితే ఎవరికి ఇబ్బంది ఉన్నా పర్వాలేదు!**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 21:** " నెల్లికుదురు మండల కేంద్రంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన బొల్లం ఎల్లయ్య నేను ఏ రాజకీయ పార్టీని ఉద్దేశించి మాట్లాడటం లేదు.. కానీ ఒకటి మాత్రం నిజం. 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికులను గుర్తించి, వారికి 9,500 రూపాయల జీతం ఇచ్చింది ఒక కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే" అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లయ్యలి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అత్యంత ధైర్యంగా వాస్తవాలను వెల్లడించారు.

**నిజం మాట్లాడేందుకు వెనకాడను:** వార్తల్లో నిలిచే అంశం ఏదైనా, అది కార్మికుల పక్షాన ఉండాలని ఎల్లయ్య పేర్కొన్నారు. "ఈ వాస్తవమైన మాటను నేను బహిరంగంగా మాట్లాడుతున్నాను. నేను చెబుతున్న ఈ నిజం వల్ల ఎవరికి ఏమనిపించినా, ఎవరు ఏమనుకున్నా నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. గతంలో ఏ ప్రభుత్వం కూడా కిందిస్థాయి కార్మికుల గురించి ఇంతగా ఆలోచించలేదు" అని ఆయన కుండబద్దలు కొట్టారు.

**కార్మికుల జీవితాల్లో వెలుగులు:** దశాబ్దాలుగా వెట్టిచాకిరీకి గురవుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన వేతనం ఒక పెద్ద భరోసా అని ఆయన కొనియాడారు. 78 ఏళ్ల స్వతంత్ర చరిత్రలో కార్మికుడి శ్రమకు విలువ కట్టి, వారి కడుపు నింపిన నిర్ణయం కేసీఆర్ ప్రభుత్వానిదేనని, ఈ చారిత్రాత్మక మార్పును ఎవరూ కాదనలేరని బొల్లం ఎల్లయ్య ఉద్ఘాటించారు. కేవలం కార్మిక నాయకుడిగా వాస్తవాలను సమాజం ముందుకు తీసుకురావడమే తన ఉద్దేశమని ఆయన పునరుద్ఘాటించారు.



# బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ విక్రమ్

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 21:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో సర్పంచ్ గర్దాసు విక్రమ్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగినది అనంతరం వారు మాట్లాడుతూవిద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పలు వీదులలో తిరుగుతూ ప్రైవేట్పాఠశాల లో చదువుకునే విద్యార్థుల తల్లితండ్రులకు ప్రభుత్వపాఠశాల లో ఉన్న సౌకర్యాలు గురించి వివరించారు. ఆహ్లాదకరమైన స్నేహపూరిత వాతావరణంఇంగ్లీష్ మీడియం లో బోధన, విద్యార్థులపై వ్యక్తి గత శ్రద్ధ తో బోధననాణ్యమైన ఉచిత విద్యఆటలద్వారా అభ్యాసంవిద్యార్థుల ప్రగతిపై నెలకోసారి పిటీఎంఅనుభవజ్నులైన అంకితభావం కలిగిన ఉపాధ్యాయులుప్రతివిద్యార్థి పై ప్రతేక శ్రద్ధ చూపిస్తూ సులభమైన మరియు ఆధునిక విధానాలతో బోధన. ఉచిత పాఠ్య పుస్తకాలు, మరియు నోట్ బుక్స్ఉచిత యూనిఫార్మ్పౌష్టికాహారం తో కూడిన మధ్యాహ్న భోజనం,మధ్యాహ్న భోజనం లో విద్యార్థులకు వారానికి 3 గుడ్లు, వారానికి 3 రోజులు బెల్లం తో కూడిన రాగిజావా ఇస్తున్నారు. మనపిల్లలని సర్కార్ బడులలో




చదివించుకుందాంసర్కార్ బడులను కాపాడుకుందాం అని విద్యార్థులు తల్లి తండ్రులకు అవగాహన కల్పించినరు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వరికుప్పల స్వామి, ప్రధానోపాధ్యాయులు కే. శేఖర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తవుటం బిక్షపతి, మందడివిద్యాసాగర్ రెడ్డి,రాస వెంకటేష్, రవ్వ నర్సింహా, ఈరపల్లి మల్లయ్య, మందడి శ్రీధర్ రెడ్డి, పాల్గొన్నారు

## గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ విక్రమ్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 21:**రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో తేది 21.04.2026 రోజున అంగన్వాడీ లో జరిగినపోషణ పక్వాడా" ప్రోగ్రామ్ గ్రాడ్యుయేషన్ డే-కార్యక్రమంసర్పంచ్ గర్దాస్ విక్రమ్ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమం లో 5+ పిల్లలకి చిన్నారులకు ప్రిస్కూల్ సర్టిఫికెట్స్ సర్పంచ్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో సర్పంచ్ మాట్లాడుతూ పిల్లల ని ప్రభుత్వ పాఠశాల లకు పంపించాలని తల్లితండ్రులకు అవగాహనా కల్పించారు. సూపర్ వైజర్ హేమలత,గర్భవతులు -బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవాలని అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, మల్లేశం,అంగన్వాడీ టీచర్లు బి. సుజాత,ఎం రేణుక, కే.మంజుల, టి. సావిత్రి ఆయాలు తల్లులు పాల్గొన్నారు

## అమ్మవారిని దర్శించుకున్న దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 21:**యూత్ కాంగ్రెస్ నాయకుడు అయిన పందిరి సతీష్ నిర్వహించిన ఎల్లమ్మ పండుగ లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

## శ్రీకంఠమహేశ్వర స్వామి - సురమాంభాదేవి కళ్యాణ మహోత్సవం

- టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డిని

ఆహ్వానించిన - నెక్కొండ గౌడ సంఘ నాయకులు



**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 21:**వరంగల్ జిల్లా నెక్కొండ లోని గౌడకులస్తుల ఆరాధ్య దైవం అయిన శ్రీ కంఠ మహేశ్వర స్వామీ- సురమాంబదేవి ల కళ్యాణ మహోత్సవం 27వ, తారీఖు నాడు జరగబోయే కళ్యాణ మహోత్సవానికి టీపీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ని ఆహ్వానించిన నెక్కొండ గౌడ సంఘం నాయకులు కక్కేర్ల నాగయ్య,కదులు సాంబయ్య, తాళ్లపల్లి భాస్కర్, బురగాని కొమురయ్య,తాళ్లపల్లి వెంకన్న, గౌడ సంఘాలు కులస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇందూరు విద్యాసంస్థల మరియు మరో కిరణాలు దినపత్రిక అధినేత..

**తొలి అక్షరం, వలిగొండ ఏప్రిల్, 21:** రేపాక ప్రదీప్ రెడ్డి గారి తల్లి రేపాక పూలా దేవి గారు కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగింది. ఈ రోజు వారి నివాసం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు బందారపు రాములు.



# గంజాయి మత్తుకు బానిసైన యువకులు అరెస్ట్




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 21:** తేది 21.04.2026 రోజు మధ్యాహ్నం 12.00 గంటల సమయం లో రామన్నపేట గ్రామా శివారులో ఉన్న గరిక సత్యనారాయణ ఫంక్షన్ హాల్ వెనుకాల ఉన్న కాళీ ప్రదేశం లో గంజాయి త్రాగుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా ఇట్టి సమాచారం పై రామన్నపేట ఎస్సై సిబ్బంది ఇద్దరి పంచుల సమక్షం లో వెళ్లి చూడగా అక్కడ నలుగురు వ్యక్తులు పిల్లీ నవీన్ తండ్రి గోపాల్ శాపెల్లి గ్రామం నార్కెట్పల్లి మండలం, క్రాంతికుమార్ తండ్రి రమేష్, నివాసం ఎనుగులదోరి గ్రామం నార్కెట్పల్లి మండలం, సూరారం ప్రసాద్ తండ్రి శ్రీను, నివాసం: బాచుప్పల గ్రామం రామన్నపేట మండలం మేడి లోకేష్ తండ్రి కుమార్, నివాసం: రామన్నపేట గ్రామం మండలం అని తెలుసుకొని అక్రమంగా గంజాయి కలిగి ఉండడం నేరం కనుక పంచనామా నిర్వహించుకొని వారి వద్ద నుండి 120 గ్రాముల గంజాయి ని మరియు 3 మొబైల్ ఫోన్ లను స్వాదినం చేసుకొని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్సై డి నాగరాజు పత్రికా ప్రకటనలో తెలిపినారు.

## హనుమాన్ మండల దీక్షలో భాగంగా ప్రాతః కాల సూర్య నమస్కారం

- మండల దీక్షలో తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ స్వామి






**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పోలు గ్రామంలో హనుమాన్ మండల దీక్షలో భాగంగా గురు స్వాములు, పులి రాజు స్వామి, కొయ్యడ సంతోష్ స్వామి, పోలీస్ పానుగంటి రవి చారి స్వామి, ఆధ్వర్యంలో మండల దీక్షలో ఉన్న హనుమాన్ స్వాములు పూజ అనంతరం, పాతః కాల సూర్య నమస్కారములు అంతఃకరణ శుద్ధితో పాటించడం జరిగింది. ఈ పూజ,సూర్య నమస్కారాలలో భాగంగా మండల దీక్షలోని స్వాములు, మరియు అర్ధమాల స్వాములు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షలోని స్వాములకు మహా అన్నదాన వితరణ కార్యక్రమం

- గుగులోత్ శేఖర్ పిజిటి ఇంగ్లీష్ మోడల్ స్కూల్ నెక్కొండ.






**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో మండల దీక్షలో ఉన్న హనుమాన్ స్వాములకు మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని అందించిన సొంత గ్రామస్తులు గుగులోత్ జ్యోతి-శేఖర్ పిజిటి ఇంగ్లీష్ మోడల్ స్కూల్ నెక్కొండ టీచర్,అయినా మండల దీక్షలో ఉన్న హనుమాన్ స్వాములకు మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని, హనుమాన్ టెంపుల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాములమ్మ- లక్ష్మా దంపతులు, మరియు గూగుల్ శేఖర్ దంపతులు అన్నధాత కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో హనుమాన్ టెంపుల్ లో అన్ని రకాల పడి భోజన సౌకర్యాలను కలిగించడం జరిగింది, వారి కుటుంబ సభ్యులకి సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలు సిద్ధించాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల దీక్షలోని స్వాములు, గురు స్వాములు పులిరాజు స్వామి, కొయ్యల సంతోష్ స్వామి, రవి చారి స్వామి, స్వాములు అర్ధమాల స్వాములు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా 313వ ర్యాంక్ సాధించిన రుత్విక్

- రుత్విక్‌ను అభినందించిన చంద్రుగొండ కుటుంబ సభ్యులు



**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన వడ్డే హరికృష్ణ కుమారుడు వడ్డే రిత్విక్ జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా313 ర్యాంకు సాధించడంతో పలువురు పెరిక కుటుంబ సభ్యులు రిత్విక్ ను అభినందించారు. రిత్విక్ జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా 313 సాధించడం చాలా ఆనందంగా ఉందంటూ రిత్విక్ తండ్రి వడ్డే హరికృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. వడ్డే హరికృష్ణ స్వగ్రావమైన నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో రిత్విక్ జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా 313 ర్యాంక్ సాధించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. రిత్విక్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి కూడా కష్టపడి ఇష్టంగా చదవాలని చంద్రుగొండ పెరిక కుటుంబ అధ్యక్షుడు దాసరి సంపత్ అన్నారు. అనంతరం పలువురు రిత్విక్ ను ఫోన్ ద్వారా అభినందించారు.

## మత్తులో స్టీరింగ్ అండ్ టూ వీలర్ డ్రైవింగ్ ప్రమాదకరం: ఎస్సై చిర్ర రమేష్ బాబు హెచ్చరిక


- నెల్లికుదురులో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- నాలుగు చక్రాలకే కాదు.. ద్విచక్ర వాహనదారులకూ కఠిన చర్యలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 21:** నెల్లికుదురు, మండల కేంద్రంలో మద్యం సేవించి స్టీరింగ్ పట్టడం కానీ, టూ వీలర్ డ్రైవింగ్ చేయడం కానీ తీవ్ర ప్రమాదాలకు దారితీస్తుందని నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన పలువురిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు.తనిఖీల సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ఎస్సై రమేష్ బాబు హృదయాన్ని తాకేలా మాట్లాడారు. ఆయన మాటల్లో "స్టీరింగ్ అండ్ టూ వీలర్ డ్రైవింగ్ రెండింటిలోనూ బాధ్యత ఎంతో ముఖ్యం. మద్యం మత్తులో వాహనం నడపడం అనేది మీ ప్రాణాలతోనే కాకుండా, నిరపరాధుల జీవితాలతో కూడా ఆటపట్టడమే. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలి. ఇవి చట్టం కోసం కాదు, మీ కుటుంబాల కోసం. ఒక్క తప్పిదం మీ ఇంటిని శోకసంద్రంలో ముంచే ప్రమాదం ఉంది. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు" అని గంభీరంగా హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మద్యం సేవించడం, భద్రతా నిబంధనలు పాటించకపోవడం వల్లనే జరుగుతున్నాయని ఆయన వివరించారు. అందుకే స్టీరింగ్ డ్రైవింగ్ మరియు టూ వీలర్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించినట్లు గుర్తించిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చి, చట్టప్రకారం జరిమానాలు విధించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుళ్లు రాము, వికాస్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డోర్నకల్ అభివృద్ధికి డాక్టర్ రామచంద్ర నాయక్ నేతృత్వమే మార్గం: మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి మహబూబా ఖాన్

- ప్రజా పాలనతో గ్రామాల్లో వేగవంతమైన మార్పులు
- సంక్షేమ పథకాల అమలులో నియోజకవర్గం ముందంజలోనే



**తొలిఅక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్ 21:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని, ఈ మార్పుకు శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ నాయకత్వమే ప్రధాన కారణమని మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి మహబూబా ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ప్రశాంత వాతావరణంలో పారదర్శక పాలన అందుతోందన్నారు.గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, ఐమాక్స్ లైట్ల ఏర్పాటుతో పరిశుభ్రతతో పాటు ఆకర్షణీయమైన వాతావరణం నెలకొన్నదని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ప్రభుత్వం చురుకుగా వ్యవహరిస్తోందని, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని కొనియాడారు.ఇప్పటికే వేలాది మందికి నూతన రేషన్ కార్డులు జారీ చేయడం, సుమారు 3500 మంది పేదలకు ఇందిర ఇళ్ల నిర్మాణం చేపట్టడం వంటి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా, పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడంతో పాటు సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అభివర్ణించారు.మరిపెడ మున్సిపాలిటీలో బస్టాండ్ కేంద్ర అభివృద్ధిని చూస్తే ప్రస్తుత ప్రభుత్వ పనితీరు స్పష్టమవుతుందని, గతంలో ఎన్నో సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న నాయకులు చేయలేని అభివృద్ధిని ప్రస్తుత ఎమ్మెల్యే సాధిస్తున్నారని ఎండి మహబూబా ఖాన్ అన్నారు. డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకత్వం పట్ల ప్రజలు విశ్వాసంతో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.

## కొన్ఫిడో కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో మెగా విద్యా మేళా









**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** కాలోజి కళాక్షేత్రంలో కొన్ఫిడో కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో టెక్నికల్ కాలేజీలపై విద్యా మేళా విజయవంతమైంది.విద్యార్థుల భవిష్యత్తు కోసం సరైన మార్గదర్శకత్వం అందించాలనే లక్ష్యంతో కొన్ఫిడో కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో టెక్నికల్ కాలేజీలపై ప్రత్యేక విద్యా మేళాను కాలోజి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ విద్యా మేళాలో వివిధ ప్రముఖ ఇంజినీరింగ్, పాలిటెక్నిక్,టెక్నికల్ విద్యాసంస్థలు పాల్గొని తమ కోర్సులు, అడ్మిషన్ విధానం,ఫీజు నిర్మాణంతో పాటు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు సమగ్ర సమాచారం అందించాయి.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు,తల్లిదండ్రులు హాజరై,నిపుణుల సలహాలు సూచనలు తీసుకుని తమ విద్యా ఎంపికలపై స్పష్టత పొందారు.ముఖ్యంగా టెక్నికల్ కోర్సుల ప్రాముఖ్యత,భవిష్యత్ అవకాశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినాయి.కొన్ఫిడో కన్సల్టెన్సీ ప్రతినిధులు మాట్లాడుతూ...విద్యార్థులు తమ ఆసక్తి,సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని సరైన కోర్సులు ఎంచుకోవాలని సూచించారు.ఈ విధమైన విద్యా మేళాలు విద్యార్థులకు సరైన దిశలో ముందుకు వెళ్లడానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వామ్యమైన అన్ని కాలేజీలు, నిర్వాహకులు మరియు హాజరైన విద్యార్థులకు కొన్ఫిడో కన్సల్టెన్సీ ధన్యవాదాలు తెలియజేసింది.

# యశోద ఆధ్వర్యంలో ఊపిరితిత్తుల సమస్యలపై అవగాహన సదస్సు




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** యశోద హైటెక్ సిటీ యాజమాన్యం ఆధ్వర్యంలో హంటర్ రోడ్ లోని కోడం కన్వెన్షన్ హాల్ లో వరంగల్ జిల్లాలో పనిచేస్తున్నటువంటి వైద్యులకు ఊపిరితిత్తుల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో జిల్లా వ్యాప్తంగా సుమారు 310 మంది యువ డాక్టర్లు హాజరై ఊపిరితిత్తులకు సంబంధించి వివిధ రకాల సమస్యల గురించి నిపుణుల చేత సమస్యలను నివృత్తి చేసుకున్నారు.ఈ సదస్సు హైటెక్ సిటీ పల్మనాజీ విభాగం ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ ఎం.నాగార్జున వివిధ అంశాల గురించి వివరించారు.తెలంగాణలో మొట్టమొదటిసారిగా వరంగల్ కేంద్రంగా ఊపిరితిత్తుల సమస్యల గురించి వివిధ టెక్నాలజీ ఉపయోగించి,వైద్య పరీక్షలు చేసే విధానాన్ని వివరించడం జరిగిందన్నారు.వివిధ కంపెనీలకు చెందిన టెక్నాలజీని ఉపయోగించి ఊపిరితిత్తులకు సంబంధించి సుమారు పది రకాల యంత్రాలను,ఈ సదస్సులో ఊపిరితిత్తుల పని విధానం,వాటి చికిత్స తదితర విషయాల గురించి వివరించారు.పూర్వకాలంలో ఊపిరితిత్తుల సమస్య పొగ తాగే వారికి మాత్రమే ఉండేదని అపోహ ఉండేదని,ప్రస్తుతం ఆహారపు అలవాట్లు జీవన విధానాలను బట్టి వయో బేదం,లింగబేదం లేకుండా అందరికీ ఈ సమస్య ఉత్పన అవుతుందన్నారు.ప్రతి సంవత్సరం ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న రోగుల సంఖ్య పెరుగుతుందే గాని తగ్గడం లేదన్నారు.కొత్త టెక్నాలజీని ఉపయోగించి ఊపిరితిత్తుల సమస్యలను ఏఐ ద్వారా గుర్తించి చికిత్స అందించనున్నామన్నారు.ఈ సదస్సులో ఎంజీఎం ఆసుపత్రి వైద్యుడు,అనస్తీసియా స్పెషలిస్ట్ డాక్టర్ హనుమంతరావు పాల్గొని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతీక్,ఐసియు విభాగం వైద్యులు తదితరులు పాల్గొన్నారు.


# ఒకే వేదికపై ఆది శంకరాచార్యులు,భగవత్ రామానుజాచార్యుల జయంతి ఉత్సవాలు



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో హనుమకొండ రాగన్న దర్వాజా ప్రాంతంలోని బ్రాహ్మణ భవనంలో వైశాఖ శుద్ధ పంచమి సందర్భంగా ఆది శంకరాచార్యులు,భగవత్ రామానుజాచార్యుల జయంతి ఉత్సవాలు ఒకే వేదికపై వైభవంగా నిర్వహించారు.బ్రాహ్మణ,వైష్ణవ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సతీమణి నీలిమ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి నరసింహాచార్యులు, శ్రీమన్నారాయణాచార్యులు, శ్రీధరాచార్యులు, శ్రవణ కుమారాచార్యులు సహా సుమారు 20 మంది వైష్ణవ,స్మార్త ఆగమ పండితులు పాల్గొన్నారు.ఉభయ వేదాంత ఆచార్యులకు చోడశోపచార పూజలు,నీరాజనం,మంత్రపుష్పం నిర్వహించారు.అనంతరం సుమారు 200 మంది బ్రాహ్మణ మహిళలు,వేద పండితులకు పట్టు వస్త్రాలు,చీరలు,కండువాలు పంపిణీ చేశారు.

# అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**తొలి అక్షరం/వలిగొండ, ఏప్రిల్ 21:** శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి శివలింగ పునప్రతిష్ట ,సుబ్రహ్మణ్య స్వామి జంట నాగుల ప్రతిష్ట కార్యక్రమం జరిగిన తర్వాత నిమిషాలకు శివలింగ, సుబ్రహ్మణ్య స్వామి వార్ల (యంత్ర స్థాపన) యంత్ర ప్రతిష్ట, శివలింగం, సుబ్రహ్మణ్యస్వామి జంట నాగుల విగ్రహ ప్రతిష్ట జరిగింది. శివాలయం గుడి వేములకొండ గుడి దగ్గర శివపార్వతుల కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని. ప్రత్యేక పూజలు చేసి.అనంతరం మాట్లాడుతూ ... దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడు సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రామాల్లోని ఆలయాల ఆధ్యాత్మిక కేంద్రాలుగా మాత్రమే కాకుండా సామాజిక ఐక్యతను ప్రతికూలంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం , ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్ , శివాలయం కమిటీ అధ్యక్షులు వెల్లంకి సుదర్శన్ రెడ్డి , పాలకవర్గం వార్డ్ మెంబర్స్, రిటర్మెంట్ హెడ్మాస్టర్ కట్ట రమేష్ , సీనియర్ నాయకులు కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి నీరజ రెడ్డి , సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు గౌడ్, ఎస్.కె రసూల్,గాజుల మల్లేశం ఆరూరి రమేష్,మునగల సురేష్ ,కాడిగాలింగయ్య, పులిపిలుపుల సాయి, పులి పల్పుల లెనిన్ గౌడ్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు..

# మహిళలను గౌరవించేది కాంగ్రెస్ మాత్రమే..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఫరూక్ నగర్ మండలం దేవుని బండ తండాలో మహిళా సమైక్య భవనం ప్రారంభోత్సవం**






**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 21:** మహిళలకు సముచిత గౌరవాన్ని ఇచ్చి రాజకీయంగా, సామాజికంగా, ఉపాధి పరంగా ప్రోత్సహించేది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం దేవుని బండ తండా లో స్థానిక సర్పంచ్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేన్నైనా మాటల్లో చెప్పదని, చేతల్లో చూపిస్తుందని అన్నారు. మహిళలు ఉపాధి పరంగా ఎదిగేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో విస్తృత కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. మహిళా సంఘాలను ప్రోత్సహించే దిశగా మహిళా సమాఖ్య భవనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు సంబంధించి 2023 లోని తీర్మానం ప్రవేశపెట్టడం, కాంగ్రెస్ ఆమోదించడం కూడా జరిగిందని, కానీ అబద్ధాలు చెప్పే బిజెపి ప్రభుత్వం డీ లిమిటేషన్ ను అడ్డంగా పెట్టి మహిళా రిజర్వేషన్లను ముందు పెట్టి రాజకీయ కుట్రకు పూనుకుందని అన్నారు. మహిళలపై ఏ మాత్రం గౌరవం లేని పార్టీ బిజెపి అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళలను ప్రధాన మంత్రులను, రాష్ట్రపతులను కూడా చేసిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, ఈ సందర్భంగా స్థానిక నాయకులు పవన్ చౌహాన్, సుమన్, ఈశ్వర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు బాలరాజు గౌడ్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్**

**ఆరోగ్యరీత్యా త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 21:** షాద్ నగర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశిశులు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లవేళల ఉండాలని కోరుకుంటూ అఖిల భారత చిరంజీవి యువత వేవస్థాపక అధ్యక్షులు శ్రీ రవణం స్వామి నాయుడు ఆదేశాల మేరకు అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు షాద్ నగర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు జరుపుల రాజు నాయక్ ఆధ్వర్యంలో స్వామి వారికి 100. తమలపాకుల పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు పవన్ కళ్యాణ్ ఆరోగ్యరీత్యా త్వరగా కోలుకోవాలని ఆయన తెలిపారు. అలాగే రాజు నాయక్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యరీత్యా త్వరగా కోలుకోవాలని ప్రజా సేవ చేయాలని తెలిపారు అలాగే మ స్వామి నాయుడు ఆదేశాలు మేరకు మరిన్ని సేవలు చేయాలని తెలిపారు.అలాగే జనసేన మహేందర్ రెడ్డి శంకర్ గౌడ్ వారి స్పూర్తి తో జనసేన పార్టీ ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతం చేయడానికి ముందు ఒటాం అలాగే పవన్ కళ్యాణ్ గారు ఆరోగ్యరీత్యా త్వరగా కోలుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో సీనియర్ నాయకులు తో కలిసి చర్చించి సేవలు చేయాలని తెలిపారు శ్రీనివాస్ గౌడ్. బాలరాజు. లింగం నాయక్. ప్రభు. బాబు. రవి. రాజేష్ నాయక్. శ్రీశైలం. శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట ఎమ్మెల్యే మాధవ రెడ్డిని కలిసిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోత్ మంగమ్మ-శ్రీను


- **చిన్నకొర్వోల్ గ్రామ సర్పంచ్ అనిత -బద్రు నాయక్.**





**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోత్ మంగమ్మ-శ్రీనునాయక్, చిన్నకొర్వోల్ గ్రామ సర్పంచ్ అనిత బద్రు నాయక్ లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి గ్రామాలలో అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే ని తెలియపరచడం జరిగింది , అప్పుడు ఎమ్మెల్యే చిన్న కొర్వోల్ నుండి కునుసోత్ తండ మరియు మర్లబడ తండ వరకు ,అలాగే మర్లబడ తండా నుండి కొచేరు బాడ తండ వరకు బిటి రోడ్డు సాంక్షన్ అవడం జరిగిందని, వాటిని వెంటనే శంకుస్థాపన చేయాలని ఎమ్మెల్యే దొంతి వివరించడం జరిగింది, అదేవిధంగా చిన్న కొర్వోల్ గ్రామ పంచాయతీ పరిధిలో మిగతా ఎస్సీ కార్పొరేషన్ లోని సిసి రోడ్లను వెంటనే మరమ్మతు చేయించాలని తెలియజేయడం జరిగింది. భాగంగా చెరువు ముందరి తండా గ్రామ ఉపసర్పంచ్ మూడు మంగమ్మ -రాజేందర్ ,మాజీ ఉపసర్పంచ్ భూక్య హరిలాల్, ఐలి రామలింగయ్య తదితరులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

# ఇందిరమ్మ గృహాలు కాదు.. నిరుపేదల స్వప్నాలు.. కాంగ్రెస్ నెరవేర్చింది



**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 21:** ఫరక్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే.. అర్హులందరికీ గృహ స్వప్నం సాకారం చేస్తాం.ఇది ఇందిరమ్మ గృహాలు మాత్రమే కాదు, నిరుపేదల స్వప్నాలు. ఏళ్ల తరబడి సొంతింటి కోసం కలలు కంటున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే సాయం చేసింది. ఈ రోజు ఆ కలలు సాకారం అవుతున్నాయి అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.మంగళవారం గంట్లవెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తైన నేపథ్యంలో లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. నియోజకవర్గంలో మొదటి విడతలో 5 వేలకు పైగా ఇళ్లు పూర్తి చేస్తున్నామని, భవిష్యత్తులో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని వివరించారు. 1978 నుంచి ఇప్పటివరకు నిరుపేదలకు సొంత గృహాలు నిర్మించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకే ఉందని ఆయన గుర్తు చేశారు. పేదల స్వప్నాలు తేలికగా నెరవేరవని, అందుకే ప్రభుత్వం దృష్టి పెట్టిందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి గృహప్రవేశం చేయించారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవో బన్సీలాల్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, దంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లికొండలో సీతా-రామచంద్ర స్వామి దేవాలయం అతి పురాతనమైనది

**- దేవాలయ ధర్మాదాయ శాఖ**
**సామాజిక కార్యకర్త రమేష్ నాయక్.**


**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బొల్లికొండ గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ, పర్యాటక శాఖ కు రమేష్ నాయక్ సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత శాఖల అధికారులు వచ్చి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆలయశీను సందర్శించి ఇది అతి పురాతనమైన పవిత్రమైన దేవాలయంగా శాఖ అధికారులు చెప్పారు. మున్ముందు ఇది అత్యంత అందమైన పర్యాటక కేంద్రంగా పరిఢవిల్లుతుం దన్నారు. దేవాలయానికి అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపెడదామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, రమేష్ నాయక్ సామాజిక కార్యకర్త, గ్రామ సర్పంచ్ అరుణ యాకు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పెంటయ్య, కారోబార్ పాషా, మాజీ సర్పంచ్ వెంకన్న, బాణోత్ యాకు, శీను, గుగులోతు రాములు, గ్రామ ప్రజలు, ఆంజనేయ స్వామి మాల



ధారణ స్వాములు పాల్గొన్నారు. దీనిని ప్రభుత్వం పట్టించుకోవాలి అదేవిధంగా దీనిని పవిత్రమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అదేవిధంగా దేవదాయ ధర్మదాయ శాఖ దీనిని ప్రభుత్వానికి అనుసంధానం చేస్తూ అభివృద్ధి మార్గంలో నడిపించాలని ఇది మీనీ భద్రాచలం గా పరిఢవిల్లుతుంది కావున దీనిని ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి మార్గం వైపు నడిపించాలని, ఎలాంటి వసతులు లేనప్పటికీ కూడాను శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రతి ఏటా జరిగే శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కల్యాణానికి వీక్షించడానికి రాష్ట్ర నలుమూలల నుండి సుమారుగా ఐదు నుండి ఆరు లక్షల మంది భక్తులు వస్తారు. వారి భద్రత మరియు కనీస సౌకర్యాలను అన్ని విధాలుగా ప్రభుత్వం దేవదాయ ధర్మదాయశాఖ తరఫునుంచి జరిపించాలని, రమేష్ నాయక్ ప్రభుత్వానికి అదే విధంగా వివిధ శాఖల అధికారులను వివరించడం జరిగింది.



# గుండ్రపల్లిలో 11 కేవీ విద్యుత్ వైర్ తెగిపడి భారీ అగ్నిప్రమాదం





**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గ్రామ పరిధిలో ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ ఒక్కసారిగా తెగిపడి పొలాలపై పడటంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎండకాలం కావడంతో పంట పొలాల్లో ఎండిపోయిన కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొ న్న ,వరీ, గోధుమ గడ్డి, పంట అవశేషాలు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. స్థానికులు గమనించి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, వారు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఏ మాత్రం ఆలస్యమైనా గ్రామం మొత్తం తగలబడి పోయేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే అప్పటికే కొంత వ్యవసాయ భూమి దగ్ధమై నష్టపోయినట్లు సమాచారం. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తరచూ పాడైపోతున్న వైర్లు, నిర్వహణ లోపాలపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, వంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కల్పించాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# అయ్యగారి పల్లిలో సేంద్రీయ సజ్జ సాగు ఆరోగ్యానికి అండగా రైతు వెంకన్న ప్రయోగం

**- చిరుధాన్యాలతో ఆరోగ్యానికి**
**కొత్త దారులు - జీవన్ ఆధార్ సొసైటీ**
**ప్రశంసలు అందుకున్న ఆర్గానిక్ రైతు**

**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 21:** మహబూబాబాద్ జిల్లా, ఇనుగుర్తి మండలం: ఆరోగ్యానికి మేలు చేసే చిరుధాన్యాల ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతున్న ఈ కాలంలో, ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన జిల్లా ఆదర్శ ఆర్గానిక్ రైతు పెండెం వెంకన్న పటేల్ తన వ్యవసాయ క్షేత్రంలో సేంద్రీయ పద్ధతిలో సజ్జ పంటను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా 'నవారా' వంటి వరి పంటలను పూర్తిగా సేంద్రియ పద్ధతిలో పండిస్తున్న వెంకన్న, ఇప్పుడు ఆరోగ్యప్రదమైన చిరుధాన్యాలపై దృష్టి సారించారు. ఆయన సాగు చేసిన సజ్జ పంట కంకి పొడవుగా, నాణ్యతతో మెరుగ్గా కనిపిస్తూ ఇతర రైతులకు మార్గదర్శకంగా



నిలుస్తోంది. ఇటీవల "జీవన్ ఆధార్ సొసైటీ"కి చెందిన సాక్రుబాయి మంగళవారం వెంకన్న క్షేత్రాన్ని సందర్శించి సజ్జ పంటను పరిశీలించారు. సేంద్రీయ పద్ధతిలో సాగు చేసిన పంటను చూసి ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ, చిరుధాన్యాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఈ విధమైన సహజ వ్యవసాయం అవసరం అని అభిప్రాయపడ్డారు. రసాయనాలపై ఆధారపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో గోఆధారిత వ్యవసాయం చేస్తున్న వెంకన్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. రైతు వెంకన్న పటేల్ మాటల్లో:"మన ఆరోగ్యం మన ఆహారంలోనే ఉంటుంది. రసాయనాలతో పండించిన పంటలు తాత్కాలిక లాభం ఇస్తాయి కానీ, మనిషి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. అందుకే నేను పూర్తిగా సేంద్రీయ సాగు వైపు మళ్లాను. సజ్జ వంటి చిరుధాన్యాలు మన పూర్వీకుల సంపద. ఇవి మళ్లీ ప్రతి ఇంటికి చేరాలని నా లక్ష్యం. రైతు లాభపడాలి, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి ఇదే నా ప్రయత్నం."ఈ విధంగా సేంద్రీయ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తూ, ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్న వెంకన్న పటేల్ కృషి స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

# షాద్‌నగర్‌లో జరిగిన హిందూ సమ్మేళనం కార్యక్రమం

**• భావోద్వేగపూరితమైన భస్మాసుర నాటకం**




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 21:** షాద్‌నగర్‌లో జరిగిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో షాద్ నగర్ కళాజ్యోతి అధ్యక్షులు కళాకారులు శ్రీ రమేశ్చారి 'భస్మాసుర' ఏకపాత్రాభినయం చేయడం అభినయానికి ప్రేక్షకులు మంత్రముగ్ధులవ్వడం ఒక ఎత్తు అయితే... శివుడి రూపంలో రమేశ్ చారి కుమారుడు చి.రాధేశ్ ప్రత్యక్షమై హిందూ బంధువులను మెరిపించారు. నాన్న-కొడుకుల ప్రదర్శనను ఆదరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. భస్మాసురుడి మంత్ర తంత్రాల మాయాజాలంతో సభ హోరెత్తిపోయింది. హిందూ సమ్మేళనంలో చేసిన భస్మాసుర ఏకపాత్రాభినయం ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ ప్రదర్శనలో రమేశ్ తనయుడు రాధేశ్ శివుడిగా నటించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆ పరమశివుడి అనుగ్రహంతో, అందరి చప్పట్లతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయ్యింది. భస్మాసుర అభినయానికి ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. శివుడి రూపంలో నా కుమారుడు చి. రాధేశ్ ప్రత్యక్షమై మెరిపించడం నాకు ఎంతో గర్వంగా అనిపించింది. నాకు ఈ అద్భుతమైన అవకాశం కల్పించిన నిర్వాహకులు శ్రీ బెజుగం రమేశ్ కి మరియు ఇతర సమితి సభ్యులందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు. మీ రమేశ్ చారి రంగస్థల నటులు

# ఆధ్యాత్మిక కార్యక్రమాలలో మానసిక ప్రశాంతత

**• మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ • మొగిలిగిద్ద గ్రామంలో ఫలహారం బండి ఊరేగింపు**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 21:** ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో వైభవంగా నిర్వహించిన కోట మైసమ్మ, బొడ్రాయి పండుగ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని, భక్తులతో కలిసి సంప్రదాయాలను కాపాడే ఈ ఆధ్యాత్మిక వేడుకలో తన వంతు సేవ అందించారు. ఈ పండుగలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలని పేర్కొంటూ, ఇలాంటి




ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో ఉండాలని ప్రార్థించారు. అంతేకాకుండా, ఇలాంటి పుణ్యకార్యాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పి, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి,



ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, స్థానిక సర్పంచ్ బుగ్గ కృష్ణయ్య, సర్పంచులు గీత వీరేశం, కృష్ణవేణి నరేందర్ తదితరులు, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా బానోతు వినోద్ కుమార్ ఎన్నిక




**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 21:** ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఎన్నికల్లో నెక్కొండ మండలానికి చెందిన బానోత్ వినోద్ కుమార్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల ఉర్సు గుట్ట ఎస్ఎఫ్ఐ ఆఫీస్ లోఈ ఎన్నికలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొని బానోత్ వినోద్ కుమార్ ను సర్వసమ్మతంగా అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బానోత్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యా హక్కుల కోసం తీవ్రంగా పోరాడతామని, ప్రభుత్వం విద్యార్థి సంక్షేమ పథకాలు సకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. బానోత్ వినోద్ కుమార్ ఇటీవలి కాలంలో ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కార్యదర్శిగా బాధ్యత వహించి, కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ, విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ఈ ఎన్నికతో వరంగల్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ కార్యక్రమాలు మరింత బలోపేతం చేస్తున్నట్లుగా తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్ లూనావత్ జ్యోతి

**తొలిఅక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 21:** నర్సింహులపేట మండలంలోని వస్త్రం తండా గ్రామపంచాయతీలోని అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ లూనావత్ జ్యోతి తనిఖీ చేశారు. ప్రభుత్వము సర్పంచులకు కల్పించిన పర్యవేక్షణ అధికారాల నేపథ్యంలో ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ మిడతపల్లి శ్రీలత పాల్గొని నిల్వ ఉంచిన పోషకాహార పదార్థాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆహారం సమయానికి అందుతుందో లేదో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతు ందని, ప్రభుత్వం అందించే బలవర్ధక ఆహారాన్ని ప్రతి ఒక్కరూ



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ సిబ్బంది సమయపాలన పాటిస్తూ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. హెచ్ఐర్ ఎగ్స్ పంపిణీ ప్రక్రియను పరిశీలించి, గుడ్లపై ముద్ర (స్టాంప్) ప్రాధాన్యతను వివరించా రు. సరుకులను సక్రమంగా భద్రపరచుకోవాలని, కేంద్రం లోపల-- బయట పరిసరాలలో శు భ్రత పాటించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్, ఆయా, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్య ఓవర్లలో పట్టు కోల్పోయాం: శుభ్‌మన్ గిల్



ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 99 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్.. ముంబై బౌలర్ల ధాటికి కేవలం 100 పరుగులకే చాపచుట్టేసింది. అయితే జట్టు మొత్తం బ్యాటింగ్‌లో విఫలమైనప్పటికీ.. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాత్రం ఈ ఓటమికి బౌలర్లనే బాధ్యులను చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రజెంటేషన్ కార్యక్రమంలో శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. తమ బౌలర్లు మధ్య ఓవర్లలో ధారాళంగా పరుగులు ఇచ్చేశారని అసహనం వ్యక్తం చేశాడు. పిచ్ స్లోగా ఉన్నందున ఇక్కడ 160 నుంచి 170 పరుగులు సరైన స్కోరు అని.. కానీ ముంబైని తక్కువ స్కోరుకు కట్టడి చేయడంలో తమ బౌలర్లు విఫలమయ్యారని గిల్ పేర్కొన్నాడు. సరైన లెంగ్త్‌లో బంతులు వేయకపోవడం వల్లే ముంబై భారీ స్కోరు సాధించిందని ఆయన అభిప్రాయపడ్డాడు. భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు కనీస పోరాట పటిమను కూడా కనబర్చలేదు. ఇన్నింగ్స్ మొదటి బంతికే సాయి సుదర్శన్ ఔట్ కాగా.. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు కూడా క్రీజులో నిలబడలేకపోయారు. ముంబై బౌలర్లు అశ్వని కుమార్ (4/24), మిచెల్ సాంట్నర్, అల్లా ఘజన్‌ఫర్ చెలరేగడంతో గుజరాత్ పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోయింది. చివరకు 100 పరుగులకే ఆలౌట్ అయి ఐపీఎల్ చరిత్రలో తమ జట్టుకు ఉన్న అతిపెద్ద ఓటమి రికార్డును (99 పరుగులు) నమోదు చేసుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్, తిలక్ వర్మ (101బి) వీరోచిత సెంచరీతో 199 పరుగులు చేసింది. నిజానికి గుజరాత్ బౌలర్ కగిసో రబాడ పవర్‌ప్లేలోనే 3 వికెట్లు తీసి ముంబైని దెబ్బతీసినా.. మిడిల్ ఓవర్లలో ఇతర బౌలర్లు తిలక్ వర్మను అడ్డుకోలేకపోయారు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో ముంబై బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోవడంతో గుజరాత్ చేతుల్లోంచి మ్యాచ్ జారిపోయింది. భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు కనీస పోరాట పటిమను కూడా కనబర్చలేదు. ఇన్నింగ్స్ మొదటి బంతికే సాయి సుదర్శన్ ఔట్ కాగా.. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు కూడా క్రీజులో నిలబడలేకపోయారు. ముంబై బౌలర్లు అశ్వని కుమార్ (4/24), మిచెల్ సాంట్నర్, అల్లా ఘజన్‌ఫర్ చెలరేగడంతో గుజరాత్ పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోయింది. చివరకు 100 పరుగులకే ఆలౌట్ అయి ఐపీఎల్ చరిత్రలో తమ జట్టుకు ఉన్న అతిపెద్ద ఓటమి రికార్డును (99 పరుగులు) నమోదు చేసుకుంది. ఈ అద్భుత విజయంతో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి ఎగబాకింది. ఆడిన 6 మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో 4 పాయింట్లు సాధించి నెట్ రన్ రేట్‌ను మెరుగుపరుచుకుంది. మరోవైపు ఈ భారీ ఓటమి వల్ల గుజరాత్ టైటాన్స్ ఆరో స్థానానికి పడిపోయింది. మూడు విజయాలు ఉన్నప్పటికీ.. రన్ రేట్ భారీగా దెబ్బతినడం ఆ జట్టును ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఓటమి ఓ చిన్న అడ్డంకి మాత్రమేనని, రాబోయే మ్యాచుల్లో బలంగా పుంజుకుంటామని శుభ్‌మన్ గిల్ ధీమా వ్యక్తం చేశాడు.

# చాహల్ వద్దు.. కోహ్లీ లాంటోడు కావాలి

- **బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా**

టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌తో తాను డేటింగ్ చేస్తున్నట్లు వచ్చిన వార్తలను బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా కొట్టిపారేసింది. ఇలాంటి వార్తలతో తాను విసిగిపోయానని అసహనం వ్యక్తం చేసింది. కలిసి డిన్నర్ చేసినంత మాత్రాన డేటింగ్ అంటూ ప్రచారాం చేస్తారా? అని మండిపడింది. యుజ్వేంద్ర చాహల్‌తో కలిసి షెఫాలీ బగ్గా ఉన్న వీడియో ఒకటి వైరల్ కావడంతో ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే పుకార్లు వెలువడ్డాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించిన షెఫాలీ బగ్గా.. తనకు చాహల్ వద్దని, కోహ్లీలాంటి అబ్బాయి కావాలని పేర్కొంది. ఇలాంటి చిన్న చూపుతో తాను విసిగిపోయానని పేర్కొంది. వాస్తవం ఏంటో తనకు, తన ఆత్మీయులకు తెలుసు అని పేర్కొంది. తనకు క్రికెటర్లతో డేటింగ్ చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. 'ఇది నా వృత్తి. నా ప్రొఫెషన్, వ్యక్తిగత జీవితాన్ని కలిపే ఉద్దేశం అస్సలు లేదు. అందుకే క్రికెటర్లతో డేటింగ్ చేసే ఆలోచన నాకు లేదు. నాకు విరాట్ కోహ్లీ లాంటి భాగస్వామి కావాలి. అతను ఎంత బిజీగా ఉన్నా అనుష్క పట్ల చూపించే ప్రేమ, అంకితభావం, ఆరాధన నాకు చాలా ఇష్టం. నా భాగస్వామి నాతో ఉన్నప్పుడు పూర్తిగా నాకే సమయం కేటాయించాలి. నాపైనే పూర్తి శ్రద్ధ పెట్టాలి. నా పార్ట్‌నర్‌కు లగ్జరీల కంటే ప్రేమించే మనసు, నన్ను కేర్ చేసే గుణం ఉంటే చాలు. ప్రస్తుతానికి ప్రేమ, పెళ్లి లాంటి విషయాల కంటే నా కెరీర్‌కే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాను. 'అని షెఫాలీ బగ్గా చెప్పుకొచ్చింది. ఐపీఎల్ లాంటి ప్రతిష్టాత్మక టోర్నీలకు యాంకర్‌గా వ్యవహరిస్తున్న షెఫాలీ.. త్వరలో బాలీవుడ్, సౌత్ ఇండియన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాల వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనుంది.





# చిక్కుల్లో యూసఫ్ పఠాన్

మహానగరం ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో జరిగిన ఒక చిన్న వివాదం చిలికి చిలికి గాలివానలా మారి, చివరకు పోలీసు కేసులకు దారితీసింది. టీమ్ ఇండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్ మామ, ఆయన కుమారుడు మరియు మరో బంధువు కలిసి ఒక వ్యక్తిపై, అతని కుటుంబంపై దాడి చేశారనే ఆరోపణలతో ముంబై పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ గొడవ రెండు రోజుల క్రితం ప్రారంభమైంది. ముంబైలో కురిసిన వర్షాలకు రోడ్లపై గుంతల్లో నీరు చేరింది. ఆ దారిలో వెళ్తున్న ఒక కారు, గుంతలోని నీటిని రోడ్డు పక్కన ఉన్న వ్యక్తిపై చిమ్మింది. ఈ చిన్న కారణంతో ఆగ్రహానికి గురైన నిందితులు, కారులో ఉన్న వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా ముదిరి పరస్పర దాడుల వరకు వెళ్లింది. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన బైకుల్లా పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా పోలీసులు పలు కీలక ఆధారాలను సేకరించారు. ఘటనా స్థలంలో ఉన్న సీసీటీవీ కెమెరాల ద్వారా నిందితులను స్పష్టంగా గుర్తించారు. దాడికి ఉపయోగించిన వెదురు కర్రలు, బేస్ బాల్ బ్యాట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 118(2), 115(2), 324, 352, 351(2), మరియు 3(5) కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం ముగ్గురిని అరెస్ట్ చేయగా, ఈ కేసులో మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం. నిందితులను కోర్టులో హాజరుపరిచినప్పుడు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు మరియు సీసీటీవీ ఫుటేజ్ తమ వద్ద బలంగా ఉన్నాయని పోలీసులు కోర్టుకు వివరించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచార పర్వం కొనసాగుతున్న తరుణంలో, ఒక సిట్టింగ్ ఎంపీ అయిన యూసుఫ్ పఠాన్ బంధువులు ఇలాంటి గొడవల్లో అరెస్ట్ కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రత్యర్థి పార్టీలు ఈ అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించే అవకాశం కనిపిస్తోంది. నగరాల్లో పెరుగుతున్న ట్రాఫిక్, ఒత్తిడి వల్ల చిన్న చిన్న కారణాలకే ప్రజలు విచక్షణ కోల్పోయి దాడులకు దిగడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డుపై వెళ్లేటప్పుడు సహనం పాటించకపోతే, అది ఎంతటి వారినైనా చట్టం ముందు నిలబెడుతుందని ఈ ఘటన మరోసారి నిరూపించింది. పోలీసులు పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు భారీ ఎదురుదెబ్బ



ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న యువ బ్యాటర్ ఆయుష్ మాత్ర గాయం కారణంగా ఐపీఎల్ 2026 మొత్తానికి దూరమయ్యాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ అధికారికంగా ధృవీకరించడంతో సీఎస్‌కే అభిమానులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. టోర్నీ కీలక దశకు చేరుకుంటున్న తరుణంలో ఇది జట్టుకు పెద్ద లోటుగా మారింది. ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆయుష్ మాత్రే బ్యాటింగ్ చేస్తుండగా కండరాల గాయానికి (హ్యామ్‌స్ట్రింగ్) గురయ్యాడు. క్రీజులో పరుగు తీస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిన ఆయుష్, నొప్పితో విలవిలలాడుతూ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ప్రాథమిక చికిత్స అనంతరం పరీక్షలు నిర్వహించిన వైద్యులు, గాయం తీవ్రత ఎక్కువగా ఉందని తేల్చారు. చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం తమ సామాజిక మాధ్యమ వేదిక ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. "ఆయుష్ మాత్రే ఎడమ కాలు కండరాల గాయం కారణంగా ఈ సీజన్ నుంచి తప్పుకుంటున్నాడు. అతను కోలుకోవడానికి కనీసం 6 నుంచి 12 వారాల సమయం పడుతుంది. ఈ క్లిష్ట సమయంలో అతనికి అండగా ఉంటాం, ఆయుష్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం" అని జట్టు యాజమాన్యం పేర్కొంది. ప్రస్తుత సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్, సంజూ శామ్సన్ ఓపెనర్లుగా వస్తుండగా, మూడో స్థానంలో ఆయుష్ మాత్రే నమ్మదగ్గ ఆటగాడిగా ఎదిగాడు. కీలక సమయాల్లో ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో అతను పోషించిన పాత్ర అమోఘం. ఇప్పుడు అతను అందుబాటులో లేకపోవడంతో, ఆ స్థానాన్ని భర్తీ చేసే సరైన ఆటగాడి కోసం కెప్టెన్, కోచింగ్ బృందం అన్వేషిస్తోంది. మిడిల్ ఆర్డర్‌లో అనుభవజ్ఞులైన ఆటగాళ్లపై ఇప్పుడు అదనపు భారం పడనుంది. ఆయుష్ స్థానంలో కొత్త ఆటగాడిని తీసుకునే అవకాశంపై సీఎస్‌కే ఇంకా స్పష్టత ఇవ్వలేదు. రీహాబిలిటేషన్ ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు మూడు నెలలు పట్టే అవకాశం ఉండటంతో, అతను వచ్చే దేశవాళీ సీజన్ నాటికి సిద్ధమవుతాడని భావిస్తున్నారు. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న చెన్నై జట్టుకు, ఈ మార్పులు ఏ మేరకు కలిసి వస్తాయో వేచి చూడాలి.

# క్రికెట్‌లో బిష్ణోయ్ గ్యాంగ్ కలకలం

క్రికెట్ ప్రపంచంలో మరో కలకలం రేగింది. పవిత్రమైన క్రీడగా భావించే క్రికెట్‌లో మాఫియా అడుగుపెట్టిందన్న వార్త క్రీడాభిమానులను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. టీ20 వరల్డ్ కప్ 2026 వేదికగా సాగుతున్న ఈ కుంభకోణంలో కెనడా జాతీయ జట్టు కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే ఇక్కడ విస్తుపోయే విషయం ఏమిటంటే... ఈ ఫిక్సింగ్ వెనుక భారత మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కోడై కూస్తోంది. ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ ఇప్పటికే రంగంలోకి దిగి విచారణను వేగవంతం చేసింది. కెనడియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ కథనం ప్రకారం.. జూలై 2025లో బ్రిటిష్ కొలంబియాలోని ఒక రెస్టారెంట్‌లో జరిగిన సంఘటన ఈ కుంభకోణానికి పునాది వేసింది. అక్కడ భోజనం చేస్తున్న కెనడా జాతీయ జట్టు స్టార్ ప్లేయర్ దగ్గరకు ఇద్దరు వ్యక్తులు వచ్చి, తాము బిష్ణోయ్ గ్యాంగ్ ప్రతినిధులమని పరిచయం చేసుకున్నారట. దిల్‌ప్రీత్ బజ్వాను జట్టులోకి తీసుకోవడమే కాకుండా, అతన్ని కెప్టెన్‌గా నియమించడానికి మద్దతు ఇవ్వాలని, లేదంటే అతని కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరించినట్లు సమాచారం. గన్ పాయింట్ బ్లాకులో పెట్టి బెదిరించి జట్టు కెప్టెన్‌ను మార్చడం క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి కావచ్చు. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా బౌలింగ్ చేసిన ఒక ఓవర్ విపరీతమైన అనుమానాలకు తావిచ్చింది. ఆ ఓవర్‌లో అతను అనూహ్యంగా పరుగులు ఇచ్చుకోవడం, బౌలింగ్ శైలి అనుమానాస్పదంగా ఉండటంతో ఐసీసీ అధికారులు అప్రమత్తమయ్యారు. స్పాట్ ఫిక్సింగ్ జరిగిందన్న బలమైన అనుమానంతో బజ్వా మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసి, అతనిపై విచారణ చేపట్టారు. ఈ క్రమంలోనే గ్యాంగ్‌స్టర్లతో అతనికి ఉన్న లింకులు బయటపడుతున్నాయి. జైలులో ఉంటూనే నెట్‌వర్క్ నడిపే బిష్ణోయ్, ఇప్పుడు క్రికెట్ బెట్టింగ్ మాఫియాలోకి కూడా ప్రవేశించాడని రిపోర్టులు చెబుతున్నాయి. కేవలం ఆటగాళ్లే కాకుండా, క్రికెట్ కెనడా ప్రెసిడెంట్ అరవిందర్ ఖోసా కూడా ఈ ముఠాకు సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దిల్‌ప్రీత్ బజ్వాను కెప్టెన్ చేయడంలో ఖోసా కీలక పాత్ర పోషించారని, ఇది కేవలం మ్యాచ్‌లు ఫిక్స్ చేసి డబ్బు సంపాదించడానికే అని కొందరు బోర్డు సభ్యులు ఆరోపిస్తున్నారు.

# ఐపీఎల్‌లో క్షుద్రపూజల కలకలం..

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా ఒక వింత సంఘటన చోటు చేసుకుంది. సీఎస్‌కే బ్యాటర్ అవుట్ కావడానికి సరిగ్గా కొన్ని సెకన్ల ముందు, ఒక ఎస్ఆర్‌హెచ్ అభిమాని నిమ్మకాయతో ఏదో తంత్రం చేస్తున్నట్టుగా ఉన్న వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఇది చూసిన క్రికెట్ ఫ్యాన్స్ షాక్ అయ్యారు. దీనిపై చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం బీసీసీఐకి అధికారికంగా ఫిర్యాదు చేసినట్టు ఒక లేఖ కూడా బయటకు వచ్చింది. అయితే, ఆ లేఖ ఏఐ సృష్టించిన ఫేక్ లెటర్ అని తేలినా, చర్చ మాత్రం ఆగలేదు. ఈ వివాదంపై ఐపీఎల్ వ్యవస్థాపక చైర్మన్ లలిత్ మోదీ స్పందిస్తూ ఒక పెద్ద బాంబు పేల్చారు. సీఎస్‌కే లేఖ ఫేక్ కావొచ్చు కానీ, ఐపీఎల్‌లో క్షుద్రపూజలు జరగడం మాత్రం పచ్చి నిజమని ఆయన ట్వీట్ చేశారు. "గతంలో ఒక టీమ్ ఓనర్ ప్రత్యర్థి జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో ఇలాంటి పూజలు చేయించిన విషయం నాకు తెలుసు. 2011 సీజన్‌లోనే దీనిపై ఆధారాలతో సహా సదరు టీమ్ ఓనర్లను హెచ్చరించాను" అని మోదీ పేర్కొన్నారు. అంతేకాదు, ఈ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడింది ఎవరో త్వరలో తాను తీయబోయే సినిమా లేదా టీవీ సిరీస్‌లో బయటపెడతానని ఒక క్లిఫ్ హ్యాంగర్ ఇచ్చారు. క్షుద్రపూజల గోల ఇలా ఉంటే, మైదానంలో ఆట మాత్రం జోరుగా సాగుతోంది. శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం 11 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆరు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలతో వారు దుమ్మురేపుతున్నారు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆరు మ్యాచ్‌ల్లో మూడు గెలిచి నాలుగో స్థానంలో ఉండగా.. ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ కేవలం ఒకే విజయంతో పట్టికలో అట్టడుగున ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.



# ప్యారడైజ్ కోసం రెండేళ్లు

## నటి కాయదు లోహర్ సంచలన నిర్ణయం

తెలుగు సినీ పరిశ్రమలో ఒకే సినిమాకు ఏళ్ల తరబడి సమయం కేటాయించడం అరుదైన విషయం. గతంలో బాహుబలి వంటి భారీ ప్రాజెక్ట్ కోసం అనుష్క శెట్టి తన కెరీర్‌లో ఐదు సంవత్సరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో యువ నటి కాయదు లోహర్ కూడా సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న 'ప్యారడైజ్' సినిమా కోసం కాయదు లోహర్ దాదాపు రెండేళ్లుగా మరే ఇతర ప్రాజెక్ట్‌కి కమిట్ కాకుండా పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే దృష్టి పెట్టింది. ఎదుగుతున్న హీరోయిన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పెద్ద రిస్క్‌గా సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల కాయదు లోహర్ నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అలాంటి సమయంలో కొత్త అవకాశాలను పక్కన పెట్టి ఒక్క ప్రాజెక్ట్‌పైనే
ఆధారపడటం ఆమె కెరీర్‌కు సవాల్‌గా మారవచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ 'ప్యారడైజ్' ఆశించిన స్థాయిలో హిట్ కాకపోతే, దాని ప్రభావం ఆమె భవిష్యత్తుపై పడే అవకాశముంది. అయితే ఈ సినిమాలో కాయదు పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, నటనకు మంచి స్కోప్ ఉన్నట్టుగా తెలుస్తోంది. భావోద్వేగపూరిత సన్నివేశాల్లో తన ప్రతిభను చూపించే మంచి ఛాన్స్ ఆమెకు దక్కిందని సమాచారం. ఇదే కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కి అంత సమయం కేటాయించినట్లు తెలుస్తోంది. నాని వంటి ప్రతిభావంతుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం కూడా కాయదు కెరీర్‌కు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే, కాయదు లోహర్‌కు పెద్ద బ్రేక్ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పరిశ్రమలో వరుస సినిమాలు చేయడం కూడా నటీమణుల కెరీర్‌కు ముఖ్యమే. ఒకే ప్రాజెక్ట్‌పై ఎక్కువ కాలం ఆధారపడితే ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గతంలో 'సైజ్ జీరో' కోసం అనుష్క తీసుకున్న రిస్క్ తర్వాత ఆమె కొంతకాలం గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాయదు లోహర్ తీసుకున్న ఈ నిర్ణయం సక్సెస్ అవుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. 'ప్యారడైజ్' విడుదల తర్వాత ఆమె టాలీవుడ్‌లో టాప్ లీగ్‌లో చేరుతుందా అనే ప్రశ్నకు సమాధానం దొరకనుంది.






# జూన్ 11న డ్రాగన్ విడుదల

ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానున్న డ్రాగన్ చిత్రం కొత్త విడుదల తేదీని నిర్మాణ సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 11న విడుదల చేయనున్నట్లు తెలిపింది. తుపాను తన లక్ష్యాన్ని కనుగొంది. 2027 జూన్ 11న థియేటర్‌లలో తుపాను రావడం ఖాయం అంటూ కొత్త విడుదల తేదీతో పాటు ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. మొదట ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ భావించారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండడంతో దీన్ని ఈయేడాది జూన్ 25కు వాయిదా వేశారు. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు మిగిలిఉండడంతో ఇప్పుడు వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ప్రశాంత్ నీల్ మేకింగ్ విషయంలో ఎక్కడా రాజీపడకుండా దీన్ని రూపొందిస్తున్నారు. సినిమా ఆలస్యమైనా.. అభిమానులు కోరుకునేలా ఉండేలా చూస్తున్నారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. 'డ్రాగన్' అనే పేరు ప్రచారంలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ తన లుక్ మార్చుకున్నారు. బరువు తగ్గి నాజూగ్గా కనిపిస్తున్నారు. ఇటీవల తన జిమ్ ఫొటో విడుదల చేయగా అది వైరల్ అయింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు



# నేను మలయాళీని కాదు.. తమిళ అమ్మాయిని

## తన మాతృభాష తమిళం అని మాత్రమే చెప్పానన్న పల్లవి

## ఏ భాషను తక్కువ చేసే ఉద్దేశం తనకు లేదని వ్యాఖ్య

టాలెంట్, సహజమైన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న సాయి పల్లవి, ప్రస్తుతం బాలీవుడ్‌లో రణబీర్ కపూర్ సరసన 'రామాయణ' చిత్రంలో సీతగా నటిస్తూ బిజీగా ఉంది. అయితే, కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా, గతంలో తాను చేసిన ఒక వ్యాఖ్యను కొందరు వక్రీకరించడంపై తాజాగా ఆమె స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేసింది. అసలు ఏం జరిగిందంటే... దాదాపు నాలుగేళ్ల క్రితం ఒక ప్రెస్ మీట్‌లో, "మీరు మలయాళీలు అయి ఉండి తమిళం ఇంత బాగా ఎలా మాట్లాడుతున్నారు?" అని ఒక రిపోర్టర్ ప్రశ్నించారు. దానికి సాయి పల్లవి సమాధానమిస్తూ, "నేను తమిళ అమ్మాయిని, మలయాళీని కాదు" అని స్పష్టం చేసింది. అయితే, రెండేళ్ల తర్వాత కొందరు ఈ మాటలను వక్రీకరించి, "మలయాళీ అని పిలిచినందుకు సాయి పల్లవికి కోపం వచ్చింది" అంటూ తప్పుడు ప్రచారం చేశారు.
ఈ ప్రచారంపై తాజాగా ఆమె స్పందిస్తూ.. "ఆ హెడ్‌లైన్ చూసి నేను షాక్‌కు గురయ్యాను. నేను అనని మాటలను నాపై మోపడం బాధాకరం. నేను కోయంబత్తూరులో పుట్టి పెరిగాను, నా మాతృభాష తమిళం అని మాత్రమే చెప్పాను. ఏ భాషను తక్కువ చేసే ఉద్దేశం నాకు లేదు" అని సాయి పల్లవి వివరణ ఇచ్చింది.


# 'సూర్య బి పాజిటివ్' చిత్ర టీజర్ విడుదల

కాళీ క్రాఫ్ట్స్ మరియు నిర్మలం డ్రామాస్ బ్యానర్లపై సుబ్బా మాధవరపు దర్శకత్వంలో రూపొందిన 'సూర్య బి పాజిటివ్' చిత్ర టీజర్ విడుదల వేడుక హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు కౌశిక్ పెగల్లపాటి (కిష్కింధపురి ఫేమ్), మురళీకాంత్ దేవసోత్ (దండోరా ఫేమ్) ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర టీజర్‌ను ఆవిష్కరించారు. చరణ్ పీసర్ల హీరోగా నటిస్తూ డైలాగ్స్ రాయడంలోనూ పాలుపంచుకున్న ఈ చిత్రంలో యానీ దయానా, దివ్య విశ్వకర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. టీజర్ ఆవిష్కరణ అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన మురళీకాంత్ దేవసోత్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఒక సినిమాను నిర్మించడం ఎంత కష్టమో తనకు తెలుసని, అమెరికాలో ఉద్యోగం చేస్తూనే సుబ్బా మాధవరపు ఇక్కడికి వచ్చి పట్టుదలతో ఈ సినిమాను పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. టీజర్‌లోని విజువల్స్, నటీనటుల ప్రతిభ సినిమాపై ఆసక్తిని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మరో అతిథి కౌశిక్ పెగల్లపాటి మాట్లాడుతూ, చరణ్ తనకు కాలేజీ జూనియర్ అని, హీరోగా గుర్తింపు తెచ్చుకోవాలనే తపన అతనిలో బలంగా ఉందని అన్నారు. టీజర్ ఎడిటింగ్ స్టైల్ చాలా ప్రత్యేకంగా ఉందని, ఒక సామాన్యుడి కథను వెండితెరపై ఆవిష్కరిస్తున్న తీరు ప్రేక్షకులను మెప్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరో చరణ్ పీసర్ల తన ప్రసంగంలో ఉద్వేగానికి లోనయ్యారు. గతంలో మూడు సినిమాలు చేసినా అవి విడుదల కాలేదని, ఈ నాలుగవ ప్రయత్నం ద్వారా నటుడిగా ప్రేక్షకుల నుంచి అర్హతను ఆశిస్తున్నానని తెలిపారు. నటి సుజాత దీక్షిత్ మాట్లాడుతూ, తన నిజస్వరూపానికి భిన్నంగా ఈ చిత్రంలో నిశ్శబ్దంగా ఉంటూ కళ్ళతో పలికించే పాత్రను దర్శకుడు తనతో చేయించారని తెలిపారు. హీరోయిన్లు యానీ దయానా, దివ్య విశ్వకర్మ తమకు తెలుగు రాకపోయినా చిత్ర బృందం ఎంతో సహకరించిందని, ఇదొక మంచి అనుభూతిని ఇచ్చిందని అన్నారు. బలగం సత్య, లిరిసిస్ట్ రాంబాబు గోసాల కూడా చిత్ర విజయానికి తమ ఆకాంక్షలను తెలియజేశారు. త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులను పలకరించనుంది.




# శివాజీ చరిత్ర ఆధారంగా రాజా శివాజీ

మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరగాథను వెండితెరపై ఆవిష్కరిస్తూ రితేష్ దేశ్‌ముఖ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'రాజా శివాజీ' చిత్రం ప్రస్తుతం దేశవ్యాప్తంగా సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చారిత్రక చిత్రానికి రితేష్ దేశ్‌ముఖ్ స్వయంగా దర్శకత్వం వహిస్తుండగా, ఆయన భార్య జెనీలియా దేశ్‌ముఖ్ తన సొంత నిర్మాణ సంస్థ ముంబై ఫిల్మ్ కంపెనీ మరియు జియో స్టూడియోస్ భాగస్వామ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే భారీ విజువల్స్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఒక కీలకమైన ప్రతినాయక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం చేసిన పోరాటాన్ని, ఆయన సాహసాలను ఎంతో గ్రాండ్‌గా చూపించబోతున్న ఈ సినిమాను మరాఠీ మరియు హిందీ భాషల్లో ప్రధానంగా రూపొందించారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. గతంలో 'వేద్' వంటి భారీ విజయాలను అందుకున్న రితేష్-జెనీలియా కాంబో ఈ చారిత్రక చిత్రంతో మరోసారి బాక్సాఫీస్ వద్ద తమ సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు




# జైలర్-2 షూటింగ్ పూర్తి

సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'జైలర్ 2' సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ గురించి తాజాగా కీలక అప్‌డేట్ వెలువడింది. చిత్ర బృందం అధికారికంగా షూటింగ్ పూర్తయిందని ప్రకటించడంతో, అభిమానుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. షూటింగ్ పూర్తయిన సందర్భంగా చిత్ర యూనిట్ రజనీతో కలిసి కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరుపుకుంది. ఈ సందర్భంగా బయటకు వచ్చిన ఫోటోలు, వీడియోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి ప్రవేశించింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా పూర్తి చేస్తే, సినిమా అనుకున్న సమయానికి ముందే విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు చిత్ర బృందం అధికారిక విడుదల తేదీని ప్రకటించలేదు.

